Language Code : **18**

इस पुस्तिका में **20** मुद्रित पृष्ठ हैं।
This booklet contains **20** Printed pages.

# JSS-24-I

**प्रश्न-पत्र-I / PAPER-I**

**तेलुगू भाषा परिशिष्ट**

**Telugu Language Supplement**

**भाग-IV & V / PART-IV & V**

मुख्य परीक्षा पुस्तिका संख्या / Main Test Booklet No.

मुख्य परीक्षा पुस्तिका कोड / Main Test Booklet Code

**A**

**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए।**
**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20) पर दिए निर्देशों को ध्यान से पढ़ें।**
**Read carefully the Instructions on the Back Cover (Page 19 & 20) of this Test Booklet.**

**तेलुगू में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें। / FOR INSTRUCTIONS IN TELUGU SEE PAGE 2 OF THIS BOOKLET.**

## परीक्षार्थियों के लिए निर्देश

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो **या** तो भाग IV (भाषा I) **या** भाग V (भाषा II) **तेलुगू** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं**।
2. परीक्षार्थी भाग I एवं भाग II **या** III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग IV व भाग V के अन्तर्गत दिए गए हैं। भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर पत्र पर निशान लगाने के लिए **केवल काले/नीले बॉल पॉइंट पेन** का प्रयोग करें।
5. इस भाषा पुस्तिका का **संकेत** है **A**। यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, उत्तर पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है। अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं, जो प्रत्येक 1 अंक का है :
   भाग-IV : भाषा-I (तेलुगू) (प्र. 91 से प्र. 120)
   भाग-V : भाषा-II (तेलुगू) (प्र. 121 से प्र. 150)
7. भाग-IV में भाषा-I के लिए 30 प्रश्न और भाग-V में भाषा-II के लिए 30 प्रश्न दिए गए हैं। इस परीक्षा पुस्तिका में केवल तेलुगू भाषा से संबंधित प्रश्न दिए गए हैं। **यदि भाषा-I और/या भाषा-II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगू के अलावा है तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लीजिए। जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए।**
8. **परीक्षार्थी भाग-V (भाषा-II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा-I (भाग-IV) में चुनी गई भाषा से भिन्न हो।**
9. रफ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें।
10. सभी उत्तर केवल OMR उत्तर पत्र पर ही अंकित करें। अपने उत्तर ध्यानपूर्वक अंकित करें। उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है।

## INSTRUCTIONS FOR CANDIDATES

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part IV (Language I) **OR** Part V (Language II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Part I and Part II **OR** III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part IV and Part V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Black/Blue Ball Point Pen only** for writing particulars on this page/ marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **A**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **two** Parts, IV and V, consisting of **60** Objective Type Questions, each carrying 1 mark :
   Part-IV : Language-I (Telugu) (Q. 91 to Q. 120)
   Part-V : Language-II (Telugu) (Q. 121 to Q. 150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu language have been given. **In case the language/s you have opted for as Language-I and/or Language-II is a Language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The language being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part-V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) : ____________________
Name of the Candidate (in Capitals) :

अनुक्रमांक : (अंकों में) / Roll Number : in figures ____________________
: शब्दों में / in words ____________________

परीक्षा केन्द्र (बड़े अक्षरों में) : ____________________
Centre of Examination (in Capitals) :

परीक्षार्थी के हस्ताक्षर : ____________________ निरीक्षक के हस्ताक्षर : ____________________
Candidate's Signature : Invigilator's Signature :

Facsimile Signature Stamp of
Centre Superintendent : ____________________

Language Code : **18**

# JSS-24-I

పరీక్ష పుస్తక సంకేతం

**A**

ప్రశ్న పత్రం–I

తెలుగు భాష సప్లిమెంట్

భాగము IV మరియు V

ఈ చిన్న పుస్తకములో 20 పుటలు కలవు.

**మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరపమని చెప్పే వరకు తెరపవద్దు.**

**ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (19 మరియు 20)లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.**

**పరీక్షార్థులకు సూచనలు :**

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండిటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థి భాగము I మరియు భాగము II లేక III లకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం **నలుపు/నీలం రంగు గల బాల్ పాయింటు పెన్నును** మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేత **A**. జవాబు పత్రాలలో **సైడ్–2** పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) **60** ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించడమైనది :

   **భాగం–IV : భాష I – (తెలుగు)** (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)

   **భాగం–V : భాష II – (తెలుగు)** (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం–IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. **మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.**
8. **పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలును (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాగము IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.**
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు OMR జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి క్రమ సంఖ్య : (అంకెలలో) ____________________

: (అక్షరాలలో) ____________________

పరీక్షా కేంద్రం పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) ____________________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ____________________

Facsimile signature stamp of
Centre Superintendent ____________________

**అభ్యర్థులు తెలుగును భాష–I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–IV లోని (ప్రశ్న సంఖ్య 91 - 120 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-IV (Q.No. 91-120)**, if they have opted **TELUGU** as **Language-I** only.

## PART-IV
## LANGUAGE-I
## Telugu

**అభ్యర్థులు తెలుగును భాష-I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము-IV లోని (ప్రశ్న సంఖ్య 91 - 120 లకు) సమాధానాలు రాయాలి.**

**సూచన : ఈ క్రింది ఇవ్వబడిన వ్యాస భాగమును చదివి 91 నుండి 99 వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

19వ శతాబ్దపు ఉత్తరార్థంలో కావ్య సమీక్షా క్షేత్రంలో కల్పనకు బదులుగా సాంఘిక, సాంస్కృతిక, నైతిక విలువలు పల్లవించినట్లు అగుపిస్తాయి. కార్లాయిల్ (Carlayal) (1795–1881) రస్కిన్ (Ruskin) (1819-1900) మేథ్యూ ఆర్నాల్డు (Mathew Arnald) (1812-1888) మెకాలె (Mecualay) (1800-1856) మొదలగు వారలు కావ్యంలో నైతిక, సాంస్కృతిక విలువల ప్రాధాన్యతను ప్రతిపాదించారు. ఈ దిశలో మైథ్యూ ఆర్నాల్డు ప్రాతినిధ్యం వహించిన సమీక్షకుడు. ఆస్కర్ వాయిల్డ్ (Oscar waild) (1854-1900) లో ఉపర్యుక్త నైతిక ప్రవృత్తికి ప్రతిక్రియాత్మక రూపం అగుపిస్తుంది. నానారకాలైన సాంఘిక బంధనాల నుండి విముక్తమైన విశుద్ధ కావ్యాత్మక ఆనందాన్ని ఆయన కావ్య లక్ష్యంగా భావించాడు. ఈ కాలంలోనే ఫ్రాన్స్‌లో జోలా (Emile Zola-1840-1902) యదార్థ వాదంతో కూడిన ప్రకృతి వాద కళకు నాంది పఠించాడు. ఆతని కావ్యదృక్పథంలో సైతం పరంపరాగత నైతికతను, మర్యాదను అవహేళన పరచెడి ప్రవృత్తి ద్యోతక మవుతుంది.

20వ శతాబ్దంలో కావ్య చింతన అనేక దిశలలో పురోగమించింది. వర్స్‌ఫోల్డ్ 'జజ్‌మెంట్ ఇన్ లిటరేచర్' రచించు నాటికి 19వ శతాబ్దపు సాహిత్యమే అతనికి అందుబాటులో ఉండుట వలన ఆధునిక యుగ సమీక్షా క్షేత్రంలో విభిన్న దిశలలో వికాసమానమవుతున్న కావ్య చింతనను విశ్లేషించ లేక పోయాడు. 20వ శతాబ్దంలో 'క్రోచే' అభివ్యక్తీకరణ వాదం, ఫ్రాయెడ్, 'అంతశ్చేతనావాదం' ఆంధ్రబ్రేతా, పాల్ ఎడ్వర్డ్‌ల 'అతియదార్థవాదం' సార్త్ర్ 'అస్తిత్వవాదం' మున్నగు ప్రముఖ కావ్య చింతనా దిశలలో సమీక్షా క్షేత్రం ప్రభావితం అయింది. ఈ శతాబ్దపు కావ్య చింతనపై ఫ్రాయెడ్, అతని శిష్య పరంపర, మార్క్స్ అతని అనుయాయుల ప్రభావం అధికంగా అగుపిస్తుంది. క్రోచే యొక్క అభివ్యక్తీకరణ వాదం పాతబడి పోయింది. సార్త్ర్ అస్తిత్వవాదం అధికంగా చర్చించబడుతూ ఉంది.

క్రోచే (Croche-1866-1952) ఇటలీ దేశపు దార్శనిక వేత్త, ఆయన కళానందాన్ని సహజానుభూత ఆనందంగా భావించాడు. ఆతని దృష్టిలో జ్ఞానం రెండు రకాలుగా ఉంటుంది. సహజాతం, బుద్ధ్యుపలబ్ధం. కళ సహజ జ్ఞాన ప్రసూతం. శాస్త్రం బుద్ధ్యుపలబ్ధ జ్ఞాన జాతం. ఈ తీరున సహజ జ్ఞానమే అభివ్యక్తీకరణం అవుతుంది. జ్ఞానం రూపగ్రహణ నిమిత్తం నాలుగు దశలలో పురోగమిస్తుంది. మొదట మనస్సు ప్రభావాన్ని గ్రహిస్తుంది. తరువాత ఈ ప్రభావం మనోజగత్తులో వ్యంజితం అవుతుంది. తదనంతరం దాని స్థూల అభివ్యక్తీకరణ జరుగుతుంది. ఈ ప్రక్రియలో మూల వస్తువు సహజ జ్ఞానం లేక అభివ్యక్తీకరణం అవుతుంది. అభివ్యక్తీకరణ ఎన్నడునూ వికారంగా ఉండదు. అందువలన అభివ్యక్తీకరణ సౌందర్యమే కావ్య సౌందర్యం అవుతుంది.

ఫ్రాయెడ్ (Frued 1856-1939) మానసిక శాస్త్రాధారంగా కావ్య రచనాత్మక ప్రక్రియను అవచేతన మానసంతో అనుసంధాన పరచాడు. అతని మతానుసారం మనస్సు రెండుగా విభజింపబడుతుంది. చేతనం, అవచేతనం, నెరవేరని కోరికలు నియంత్రిత వాసనల రూపంలో అవచేతన మానసంలో గూడుకట్టుకొని ఉంటాయి. ఈ నియంత్రిత వాసనలే కావ్యంలో శబ్ద ప్రతీకాల రూపంలో సాక్షాత్కరిస్తాయి. ఈ విధంగా ప్రతి కావ్యం దానిని రచించిన కవి యొక్క ఏదో ఒక నియంత్రిత వాసనకు కళాత్మక మనోవేగమే అవుతుంది. ఫ్రాయెడ్ శిష్యుడు యూంగ్ (Yung 1875-1961) ఈ నియంత్రిత వాసనా సిద్ధాంతాన్ని అంగీకరింపక

కావ్యం కవి యొక్క 'అహం' భావనతో ఘనిష్ఠ సంబంధాన్ని కలిగి ఉంటుందని వివరించాడు. అతని మతంలో కళాకారుని అహం భావన ఇతర భావాలన్నింటిని నియంత్రిత పరచి కళారూపంలో వ్యక్తం అవుతుంది. మానసిక శాస్త్రాధారంగా కళను పరిశీలించిన మూడవ శాస్త్రవేత్త ఎడ్లర్ (Edler 1870-1937) ఆయన కళాకారుని న్యూనతా భావనను కళాసృజనకు మూలంగా ప్రతిపాదించాడు. అతని దృష్టిలో గొప్ప గొప్ప కళాకారు లందరు ఏదో ఒక న్యూనతా భావనచే పీడింపబడిన వారై ఉంటారు. వారు కళాసృజన ద్వారా ఈ హీనతా భావన నుండి విముక్తిని కాంక్షిస్తారు.

అతియథార్థవాదం కూడా అంతశ్చేతనావాదం పై ఆధారపడి ఉంది. వాస్తవిక జీవనంలో ఉపలబ్ధం కానేరని రూపాల, బింబాల, ప్రతీకాల మాధ్యమంలో స్వప్న సంవేదన ఆధారంగా కళ సృష్టింపబడుతుందని అతి యథార్థవాదుల మతం. మొదట ఈ సిద్ధాంతం చిత్రకళలో లేవదీయ బడింది. సాహిత్యంలో దీనిని ప్రతిష్ఠించిన వారిలో ఫ్రాన్స్‌కు చెందిన అంద్రెబ్రెటాన్ (Andre Breton), పాల్ ఎడ్వర్డ్ (Paul Edward) ప్రముఖులు.

కార్ల మార్క్స్ (Carl Marx-1818-1883) యొక్క వస్తువాద దర్శనం 20వ శతాబ్దపు కళాచేతనను చాలావరకు ప్రభావిత పరిచింది. మార్క్స్‌వాద దర్శనాన్ని ప్రాతిపదికగా గ్రహించి 'క్రిస్టోఫర్ కాల్డ్‌వెల్' తన ప్రసిద్ధ రచనయైన, 'ఇల్యూజన్ అండ్ రియాలిటీ'లో కళాసిద్ధాంతాన్ని స్థాపించాడు. అతని మతానుసారం యుగవిశేషంలోని వర్గ చైతన్యం కళాకృతుల రచనకు మూలంగా పనిచేస్తుంది. తన వికాస యాత్రలో మానవతక్రమంగా పూర్వోత్తర శిలాయుగాలను, సామ్రాజ్య యుగాన్ని సామంతయుగాన్ని, ధనిక యుగాన్ని దాటి ఈ తీరున నేడు మనముందు నిలిచి ఉంది. ఏ యుగ సాహిత్యమైనా ఆ యుగ ఆర్థిక వ్యవస్థపై ఆధారపడి ఉంటుంది. సాహిత్యకారుడు తెలిసియో, తెలియకయో ఆర్థిక వ్యవస్థా పాలక వర్గహితాన్నే కాంక్షిస్తాడు. కళాచింతన నితాంతం సమాజ నిరపేక్షం కాకుండా రక్షింప బడుటయే ఈ సిద్ధాంత స్థాపన ద్వారా సాహిత్యానికి చేకూరిన ప్రయోజనం.

సాహిత్య సమీక్షా క్షేత్రంలో ఐ.ఎ. రిచర్డ్స్ (I.A.Richards 1893-1979) స్థాపించిన సిద్ధాంతం 'మనోవైజ్ఞానిక హితవాదం' గా తెలుపబడుతుంది. రిచర్డ్స్ సుప్రసిద్ధ రచనయైన 'ప్రిన్సిపల్స్ ఆఫ్ లిటరరి క్రిటిసిజమ్' 1924 లో ప్రచురింపబడింది. ఆయన కళానిరపేక్షతా సిద్ధాంతాన్ని వ్యతిరేకించారు.

వర్తమాన యుగంలో ప్రతిభావంతుడైన కవి, విమర్శకుడు టి.యస్. ఇలియట్ (T.S. Eliot. 1888-1965) నిర్వైయక్తిక అనుభూతిని కళ యొక్క ఉత్కృష్టతకు ప్రమాణంగా భావించాడు. అతని మతంలో కళాకారుని భోగాత్మక మానసం సృజనాత్మక మానసం కన్నా భిన్నంగా ఉంటుంది. అందువలన కళాకృతి తటస్థ సృష్టి అవుతుంది. పారంపర్య ప్రాతిపదికపై ఇలియట్ కళాకారున్ని పరిశీలింప నిశ్చయించినాడు. ఆయన తన చింతనా పటిమచే సమీక్షా జగత్తును అత్యధికంగా ప్రభావితం చేసినాడు. ఒక రకంగా ఇలియట్ సాంప్రదాయిక చింతను పునఃప్రతిష్ఠించాడు.

**91.** 'అంతశ్చేతనావాదం' వీరికి సంబంధించినది :

(1) ఐ.ఎ. రిచర్డ్స్ (2) ఫ్రాయిడ్ (3) మేథ్యూ అర్నాల్డ్ (4) యూంగ్

**92.** అతియథార్థవాద రూపకర్తలు :

(1) మేథ్యూ ఆర్నాల్డ్ – రస్కిన్ (2) ఆంద్రేబ్రేతా – పాల్ ఎల్వర్డ్

(3) మెకాలే – మార్క్స్ (4) క్రోచే – ఫ్రాయిడ్

93. సాంప్రదాయక చింతనను పున:ప్రతిష్ఠించిన వారు :

(1) టి.ఎస్. ఇలియట్ (2) రస్కిన్ (3) జీన్‌పాల్ సార్త్ర (4) ఆస్కర్ వాయిల్డ్

94. 'అస్తిత్వవాదం' ప్రతిపాదించిన వారు :

(1) జోలా (2) సార్త్ర్ (3) ఇలియట్ (4) మార్క్స్

95. ఇల్యూజన్ అండ్ రియాలటీ గ్రంధ కర్త :

(1) మార్క్స్ (2) క్రిస్టోఫర్ కాల్డ్‌వెల్ (3) జీన్‌పాల్ సార్త్ర (4) క్రోచే

96. కళాకారుని న్యూనతను కళా సృజనకు మూలంగా ప్రతిపాదించింది :

(1) ఎడ్లర్ (2) ఫ్రాయెడ్ (3) యూంగ్ (4) ఐ.ఎ. రిచర్డ్స్

97. ఎవరి సిద్ధాంతం 'మనోవైజ్ఞానిక' హితవాదంగా వ్యవహరింపబడింది ?

(1) ఫ్రాయెడ్ (2) ఆడ్లర్ (3) యూంగ్ (4) ఐ.ఏ. రిచర్డ్స్

98. 'అభివ్యక్తీకరణ వాదం' ప్రతిపాదకులు :

(1) ఫ్రాయెడ్ (2) మార్క్స్ (3) క్రోచే (4) ఆస్కర్ వాయిల్డ్

99. 'ప్రిన్సిపల్స్ ఆఫ్ లిటరరీ క్రిటిసిజమ్' ఎవరి రచన ?

(1) ఐ.ఏ. రిచర్డ్స్ (2) కార్ల మార్క్స్ (3) పాల్ ఎడ్వర్డ్ (4) టి.ఎస్. ఇలియట్

**సూచన : ఈ క్రింద ఇవ్వబడిన పద్యభాగమును చదివి 100 నుండి 105 వరకు గల ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.**

**వికసిత తృష్ణాలతికకు । న కుటిలమగు తపము దాత్రమై నఅకంగా**

**వికృతులఁ బ్రకృతినిఁ బురుషుని । నకలంక జ్ఞాన దృష్టి నవలోకించున్.**

100. పద్యం నాలుగు పాదాలలోని మాత్రల సంఖ్య :

(1) 32 (2) 48 (3) 64 (4) 24

101. పద్యంలో కొడవలి అనే అర్థాన్ని సూచించే పదం :

(1) తపము (2) వికసిత (3) అకుటిల (4) దాత్రము

**102.** పద్యం సరిపాదములలో చివరి గణము ఏది ?

(1) గగము (2) సగణము (3) భగణము (4) జగణము

**103.** పద్యంలో గల అలంకారము :

(1) ఉపమ (2) దృష్టాంతము (3) రూపకము (4) కావ్యలింగము

**104.** పద్యం ఏ ఛందస్సులో ఉంది ?

(1) కందము (2) ద్విపద (3) ఉత్పలమాల (4) మత్తేభము

**105.** పద్యంలోని బేసి పాదములలో గణముల సంఖ్య :

(1) 3 (2) 5 (3) 4 (4) 2

**106.** ఒక పిల్ల ఒక అంశం మీద మేధోమధనం తరువాత కూడ తనకు తానుగా ఒక ప్యారా గ్రాఫు రాయలేదు. అయితే పెద్దవాళ్ళు లేక సమవుజ్జీల పర్యవేక్షణలో రాయగలదు. ఈ పర్యవేక్షణను ఇలా అంటారు ?

(1) స్కాఫోల్డింగ్ (2) సమవుజ్జీ బోధన (3) సమవుజ్జీ సలహా (4) టీమ్ బోధన

**107.** __________ అనేది ఒక రకమైన అభ్యసనం. అందులో పిల్లవాడు మేధస్సు, హేతుబద్ధత లాంటి ఉన్నత స్థాయి మానస క్రమాన్ని ఉపయోగించాల్సి ఉంటుంది.

(1) శబ్ద అభ్యసనం (2) భావనాత్మక అభ్యసనం

(3) మోటారు నైపుణ్యాల అభ్యసనం (4) నిర్మాణ అభ్యసనం

**108.** ఒక ఉపాధ్యాయుడుగా మీరు ఒక విద్యార్థిని కొన్ని పదాల స్పెల్లింగ్ విషయంలో పొరపాటు చేసినప్పటికీ ఆమె పూర్తి భాషా ఉపయోగాన్ని అభినందించండి. ఈ సందర్భంలో మీరు ఉపయోగిస్తున్న పద్ధతి :

(1) పూర్తి భాష (2) భావ ప్రసార (3) నిర్మాణాత్మక (4) నిర్మాణవాద

**109.** మీరు ఒక హిందీ ఉపాధ్యాయులు, అయితే మిమ్మల్ని పంజాబ్ లోని ఒక ప్రాథమిక పాఠశాలకు పంపటం జరిగింది. మీకు స్థానిక భాష తెలియదు కాబట్టి, మీరు చేయాల్సింది :

(1) వెంటనే హింది మాట్లడే ప్రాంతానికి బదిలీ చేయమని అర్జీ పెట్టుకోవటం

(2) పిల్లల భాష ఒక మూలభాషగ వాడుతూ బోధన ప్రారంభించడం

(3) ఇంగ్లీషులో భావ ప్రసారం చేయటం

(4) కమ్యూనిటీని హిందీ నేర్చుకునేందుకు ప్రేరేపించుట

110. __________ అవగాహన అనేది వాచకపు భాగాన్ని దగ్గర, తీవ్రంగా, వాచకం నుంచి నిర్దిష్ట సమాచారాన్ని రాబట్టే ప్రయోజనం కోసం చదివే నైపుణ్యం.

(1) గ్లోబల్ (2) ప్రాంతీయ (3) ఊహాత్మక (4) మూల్యంకన

111. భాషా అభ్యసనంలో డయాగ్నొస్టిక్ పరీక్ష ప్రయోజనం :

(1) సంగ్రహమూల్యాంకనానికి ప్రశ్నలు రూపొందించటానికి పథకం రచించటం

(2) ఉపాధ్యాయుల తల్లదండ్రుల సమావేశాల్లో తల్లిదండ్రులకు తెలియజేసి వాళ్ళను దృష్టి పెట్టమని అడగటం

(3) అభ్యాసకుడి అవగాహనలలో ఖాళీలను తెలుసుకుని నివారణ చర్యలు తీసుకోవచ్చు

(4) విద్యార్థుల ప్రొగ్రెస్ రిపోర్టులోని పరిశీలనను చూడటం

112. వాచక పుస్తకానికి సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది సరైనది ?

(1) ఒక ఉపాధ్యాయుడికి విద్యార్థికి వాచక పుస్తకం అంతిమ విషయం.

(2) పాఠ్య ప్రణాళికలో పొందు పర్చిన లక్ష్యాలను సాధించటానికి అది ఉపకరిస్తుంది.

(3) అది సెషన్‌లో విద్యాత్మక కార్యకలాపాలను రూపొందించే ప్రణాళిక.

(4) ఒక వాచక పుస్తకం ప్రత్యామ్నాయం లేనటువంటిది.

113. ఈ క్రింది వాటిలో ఏ తరగతి గది అభ్యసనం విద్యార్థులలో మౌఖిక భాషను అందిచటంలో ఉపాధ్యాయుడికి ఉపకరిస్తుంది ?

(1) వాచకాన్ని అధ్యాపకుడితో కలిసి కోరస్ పఠనం చేయటం

(2) బట్టీ పట్టిన తర్వాత కవితను వరుసగా పాడటం

(3) రోల్ ప్లేలో భాగం కావటం

(4) కొత్తవి, అపరిచితమైన పదాలను సరిగ్గా ఉచ్చారించటాన్ని అభ్యసించటం

114. 'భాష యాదృచ్ఛికంగా ఉంటుంది' అంటే మన అర్థం :

(1) ఒక భాషలోని పదాలకు, వాటి అర్థాలకు అంతర్గతమైన సంబంధం ఉంటుందని.

(2) పదాలకు వాటి అర్థాలకు మధ్య సంబంధం విలువైన హేతువు మీద ఆధారపడి ఉంటుంది, ఛాన్స్ మీద కాదు.

(3) ఒక భాషలోని పదాలకు వాటి అర్థాలకు మధ్య అంతర్గత సంబంధం లేదు.

(4) భాష యందే స్థిరీకరించబడిన సూత్రలను అనుసరిస్తుంది.

115. వ్యాకరణ బోధనకు సంబంధించిన నిగమన పద్ధతి ముందు మనం ఇలా చేయాలని చెపుతుంది :

(1) ఉదాహరణలు ఇవ్వటం (2) నియమాలు చెప్పటం

(3) నమ్మదగిన విషయాన్ని చెప్పటం (4) డ్రిల్లుల ద్వారా అభ్యసనను అందించటం

116. __________ వాస్తవాలకు అతీతంగా అంచన వేసేది, ఊహించేది.

(1) వివరణ (2) విశ్లేషణ

(3) ఊహించటం (4) బాహ్యా నిక్షేపం (extropolation)

117. ఒక భాషా ఉపాధ్యాయుడు విద్యార్థులు స్వేచ్ఛా లేఖనం వైపు ప్రోత్సాహించాలి. ఈ స్వేచ్ఛా లేఖనం విద్యార్థులకు __________.

(1) అభ్యాసకులు ధారాళంగ, సృజనాత్మకంగా రాసేటట్లు చేస్తుంది

(2) రాయాలా లేదా అనే స్వేచ్ఛ ఉంటుంది

(3) ఎక్కువ రాయాలని కాని, కచ్చితంగా ఉండాలని కాని భావించకూడదు

(4) తమ మొదటి భాష నుంచి కొన్ని లక్షణాలను కలుపు కుంటుంది

118. ఒక ఉపాధ్యాయుడిగా మీరు 5వ తరగతి విద్యార్థులను, ఒక వాచకాన్ని పూర్తిగ చదవమని అడగండి. ఆ తరువాత సందర్భాన్ని ఆధారం చేసుకొని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టండి. దీని ద్వారా విద్యార్థులను మీరు ఏ విషయంలో ప్రోత్సాహిస్తున్నారు ?

(1) విస్తృత పఠనం (2) స్కానింగ్ (3) స్కిమ్మింగ్ (4) తీవ్ర పఠనం

119. భాషా సముపార్జన ఈ సందర్భంలో మాత్రమే జరుగుతుంది ?

(1) పిల్లవాడికి వ్యాకరణ సూత్రలు బోధించినప్పుడు

(2) పిల్లవాడికి అనువాద అభ్యసనం చేయించినప్పుడు

(3) పిల్లవాడికి చదివే అవకాశం ఇచ్చినప్పుడు

(4) పిల్లవాడికి భాషను పరిచయం చేసినప్పుడు

120. మాతృభాషను తరగతి గదిలో బహిష్కరించడం ఏ పద్ధతి లక్షణం ?

(1) సహజ (2) ద్విభాష (3) ఆడియో లింగ్వల్ (4) ప్రత్యక్ష

**అభ్యర్థులు తెలుగును భాష–II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–V లోని ప్రశ్న సంఖ్య 121 - 150 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-V (Q.No. 121-150)**, if they have opted **TELUGU** as **Language-II** only.

## PART-V
## LANGUAGE-II
## Telugu

**అభ్యర్థులు తెలుగును భాష–II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–V లోని (ప్రశ్న సంఖ్య 121 - 150 లకు) సమాధానాలు రాయాలి.**

**సూచన : ఈ క్రింది ఇవ్వబడిన వ్యాసభాగమును చదివి 121 నుండి 128 వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి :**

దక్షిణాదికి మొట్టమొదటి మహమ్మదీయ దండయాత్రను అల్లావుద్దీన్ ఖిల్జీ క్రీ.శ. 1294లో దేవగిరి యాదవ రాజుల మీద జరిపాడు. కారా అలహాబాద్ ప్రాంతాల గవర్నర్‌గా ఉండి, ఢిల్లీ అనుమతి లేకుండానే జరిపిన అనధికార దండయాత్ర అది. దేవగిరిని ఓడించిన తరువాత ఢిల్లీ చక్రవర్తి, తన మామ అయిన సుల్తాన్ జలాలుద్దీన్ ఖిల్జీని చంపి, 1296లో ఢిల్లీ సింహాసనాన్ని అధిష్టించాడు. కాకతీయుల మీదకి 1303 సంవత్సరంలో మొదటి దండయాత్రను పంపించాడు. ఇప్పటి కరీంనగర్ జిల్లా ఉప్పరపల్లి దగ్గర జరిగిన ఆ యుద్ధంలో ఖిల్జీ సైన్యం ఓడిపోయింది. 1307లో మరోసారి ఖిల్జీ దక్షిణానికి సైన్యాన్ని పంపించాడు. కానీ అది దేవగిరి లక్ష్యంగా జరిగిన దండయాత్ర. ఖిల్జీ 1309లో మాలిక్ కాఫర్‌ను కాకతీయుల మీదికి రెండో దండయాత్రకు పంపాడు. మాలిక్ కాఫర్ 1310 జనవరి 19నాడు వరంగల్ కోటను ముట్టడించాడు. రెండు నెలలపాటు ఆ దాడిని తట్టుకున్న కాకతీయ సైన్యం మార్చి 19నాడు లొంగిపోయింది. ప్రతాపరుద్రుడు మాలిక్ కాఫర్ విధించిన షరతులకన్నిటికీ అంగీకరించి, కప్పం చెల్లించడానికి ఒప్పుకున్నాడు. తన ఖజానాను మొత్తంగా అప్పగించాడు. ఆ యుద్ధం ముగిసిన తరువాత ప్రతాపరుద్రుడు దక్షిణాదిలో తలెత్తిన తిరుగుబాట్లను అణచడానికి బయలుదేరి, విజయం సాధించాడు. ఆ తరువాత కంచి మీద దండయాత్ర చేసి జయించాడు. ఢిల్లీకి క్రమం తప్పకుండా కప్పం కడుతూనే ఉన్నాడు.

1316లో అల్లావుద్దీన్ ఖిల్జీ మరణించిన తరువాత ఢిల్లీలో వారసత్వం గురించి పోరాటం జరిగింది. ఆ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ప్రతాపరుద్రుడు కప్పం కట్టడం మానేసి, స్వతంత్రంగా వ్యవహరించడం మొదలు పెట్టాడు. దేవగిరి పాలకుడు హరపాలుడు కూడా అదే సమయంలో తిరుగుబాటు చేశాడు. ఢిల్లీ వారసత్వపు పోరులో ఖుతుబుద్దీన్ ముబారక్ విజయం సాధించి గద్దెనెక్కాడు. దేవగిరి పాలకుడిని బందీగా తీసుకుని, మరణ శిక్ష విధించారు. ముబారక్ కు కప్పం కట్టడమే మంచిదని ప్రతాపరుద్రుడు రాజీచేసుకుని, కప్పం బాకీ చెల్లించాడు. 1320లో ఢిల్లీలో పాలకులు మారారు. ఖిల్జీలు పోయి తుగ్లక్‌లు వచ్చారు. ఘుసీయుద్దీన్ తుగ్లక్ రాజయ్యాడు. రాజ్యాల మీదికి దండయాత్రలు జరిపి కప్పాలు సాధించడం అనే పూర్వవిధానాన్ని మార్చి అతను భూభాగాల అక్రమణను చేపట్టాడు. 1321లో వరంగల్ మీదికి సైన్యాన్ని పంపాడు. తరువాత కాలంలో మహమ్మద్ బిన్ తుగ్లక్‌గా ప్రఖ్యాతుడైన ఉలగ్ ఖాన్ ఈ దండయాత్రకు నాయకత్వం వహించాడు. ఈ యుద్ధంలో వరంగల్ ఓడిపోయింది. ప్రతాపరుద్రుడు పరాజితుడై బందీ అయ్యాడు. బందీగా ఢిల్లీకి తీసుకుపోతుండగా మార్గ మధ్యంలో అతను ఆత్మహత్య చేసుకున్నాడని చెబుతారు. వరంగల్ పతనం తరువాత ఉలగ్ ఖాన్ మరింత ముందుకు వెళ్లి రాజమండ్రి, నెల్లూరు మధ్య సముద్ర తీరప్రాంతాలను జయించి 1324లో కాకతీయ సామ్రాజ్యాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకున్నాడు. అతను మహమ్మద్ బిన్ తుగ్లక్‌గా 1325లో ఢిల్లీలో అధికారాన్ని చేపట్టాడు. 1335–36 ప్రాంతాల్లో ముసునూరు కాపయ నాయకత్వంలో కొందరు ఆంధ్రనాయకులు తిరిగి వరంగల్ కోటను స్వాధీనం చేసుకుని కొంతకాలం పాలించారు కాని అది ఎక్కువ కాలం నిలవలేదు. వరంగల్ పతనమై, అనేక చిన్న రాజ్యాలు ఏర్పాటయ్యాయి. కోస్తా ఆంధ్ర ప్రాంతంలో రెడ్డి రాజ్యం, రాచకొండ, దేవరకొండలలో వెలమ పద్మనాయక రాజ్యాలు ఏర్పడ్డాయి. ఇవి స్వతంత్రంగానే వ్యవహరించసాగాయి.

క్రీ.శ. 1347లో గుల్బర్గా రాజధానిగా బహమనీ రాజ్యం ఏర్పడింది. ఈ రాజ్యం ఉత్తరాన బీరారు నుంచి దక్షిణాన తుంగభద్ర ఎడమగట్టు దాకా, పశ్చిమాన దాబల్ నుంచి తూర్పున తెలంగాణ దాకా వ్యాపించింది. దీని స్థాపకుడు అల్లావుద్దీన్ బహమన్ షా (హసన్ గంగు). 1358లో రాజ్యానికి వచ్చిన అతని కుమారుడు మహ్మద్‌షా విజయనగర రాజ్యంతోనూ, వరంగల్‌తోనూ యుద్ధాలు చేసి రెంటినీ ఓడించి పెద్ద మొత్తంలో సంపదను స్వాధీనం చేసుకున్నాడు. 1422లో అహ్మద్‌షా

కాలంలో వరంగల్ మీద మరొకసారి దండయాత్ర చేసి చాలా సంపదను దోచుకున్నారు. అతనే 1430లో బీదర్ పట్టణాన్ని నిర్మించాడు. తరువాత బీదరు రాజధాని అయింది. తెలంగాణలోని రాజ్యాలు తమలో తాము పోరాడుతూ, బహమనీలతో స్నేహం చేస్తూ విడిపోతూ కాలం గడిపాయి. నల్లగొండ మొదలైన చోట్ల తిరుగుబాట్లు కూడా జరిగాయి. ఆర్మేనియాలోని టర్కోమెన్ తెగకు చెందిన కులీ ఆ దేశం నుంచి పారిపోయి వచ్చి మహమూద్ షా కాలంలో బీదర్‌లో ఆశ్రయం పొంది, రాజు విశ్వాసాన్ని చూరగొన్నాడు. 1487లో బీదరులో స్థానికులు తుర్కు ఇరానీయుల ప్రాబల్యం మీద తిరగబడి కోటను ముట్టడించినప్పుడు మహమూద్‌షాను, అతని కోటను కాపాడినందుకు కులీమీద తిరుగులేని విశ్వాసం ఏర్పడింది. 1493లో కొంకణంలో చెలరేగిన తిరుగుబాటును అణచినందుకు గాను మహమూద్ షా అతనికి కుతుబుల్ ముల్క్ (రాజ్యానికి స్తంభం వంటివాడు) అనే బిరుదాన్ని ఇచ్చాడు. అలాగే 1486లో ప్రస్తుత మహబూబ్‌నగర్ జిల్లాలోని కొడంగల్ జాగీర్‌దార్‌గా నియమించాడు. 1489 నాటికే అహమద్‌నగర్, బీరార్, బిజాపూర్ సుబాలు స్వతంత్రం అయ్యాయి. మహమూద్‌షా 1496లో గోలకొండ కేంద్రంలో తెలంగాణ ప్రాంతానికి గవర్నర్‌గా కులీని నియమించాడు. కొడంగల్‌లోనే నివసిస్తూ కులీ తెలంగాణ రాజ్య వ్యవహారాలు చూస్తూ ఉండేవాడు. క్రమంగా బహమనీ రాజ్యం క్షీణించసాగింది. అయినా కులీ కుతుబ్ షా వేచివున్నాడే తప్ప తిరుగుబాటు చేయలేదు. 1512లో స్వాతంత్ర్యం ప్రకటించుకున్నాడు. 1518లో మహమూద్ షా మరణించాడు. కులీ గోలకొండ దుర్గాన్ని మరమ్మత్తు చేయించి సుల్తాన్ కులీ కుతుబ్‌షాగా అక్కడి నుంచి పాలించడం మొదలుపెట్టాడు. గోలకొండ మట్టికోట మీద నుంచి రాతి దుర్గాన్ని నిర్మించి దానికి మహమ్మద్ నగర్ అని పేరు పెట్టాడు.

కులీ కుతుబ్ షా వంశం 1512 నుంచి 1687 వరకు 150 సంవత్సరాలకు పైగా దక్కన్‌ను పాలించింది. కులీ కుతుబ్‌షా శ్రీ కృష్ణదేవరాయల (1509–1529) కూ, అచ్యుత దేవరాయుల (1530–1542) కూ సమకాలికుడు. కులీ విజయనగరంతోనూ, ఖమ్మంమెట్టు రాజులతోనూ యుద్ధాలు చేశాడు. రాచకొండ, దేవరకొండలను జయించాడు. షితాబు ఖాను అను సీతాపతి రాజుతో వరంగల్‌లో యుద్ధం చేసింది ఈ గోలకొండ రాజే. మహమ్మదీయ మతంలో షియా తెగకు చెందిన కులీ 98 సంవత్సరాలు జీవించాడు. 1543లో కులీ గోలకొండలో నమాజ్ చేస్తుండగా తన కుమారుడు జంషీద్ అలీ చేతుల్లో హత్యకు గురి అయ్యాడు.

జంషీద్ అలీ 1543లో రాజ్యానికి వచ్చి ఏడు సంవత్సరాలు మాత్రమే పాలించాడు. 1550లో అతను వ్యాధిగ్రస్తుడై మరణించాడు. ఆ తరువాత అతని ఏడు సంవత్సరాల కుమారుడిని సింహాసనం మీద జంషీద్ అలీ భార్య, కొందరు మంత్రులు ప్రతిష్టించారు. కానీ, ఏడునెలల తరువాత, జంషీద్ అలీ కాలంలో విజయనగరానికి వెళ్ళి తలదాచుకున్న కులీ కుతుబ్ షా చిన్న కుమారుడు ఇబ్రహీం తిరిగి గోలకొండకు వచ్చి సింహాసనాన్ని స్వాధీనం చేసుకున్నాడు. అతనే సుప్రసిద్ధుడైన మల్కిభరాముడు, ఇబ్రహీం కులీ కుతుబ్ షా, విజయనగరంలో ఆశ్రయం పొంది తెలుగు మీద అభిమానం పెంచుకున్న ఇబ్రహీం తన ఆస్థానంలో తెలుగు కవులను, పండితులను ఆదరించాడు. తొలి అచ్చ తెలుగు కావ్యం 'యయాతి చరిత్ర' ను రాసిన పొన్నెగంటి తెలగనార్య, అద్దంకి గంగాధరుడు, సారంగు తమ్మయలు వీరిలో ముఖ్యులు.

**121.** కులీ స్వాతంత్ర్యం ఎప్పుడు ప్రకటించుకున్నాడు ?

(1) 1496 (2) 1489 (3) 1512 (4) 1486

**122.** అల్లావుద్దీన్ ఖిల్జీ ఎప్పుడు మరణించాడు ?

(1) 1310 (2) 1316 (3) 1307 (4) 1296

**123.** బీదర్ పట్టణం నిర్మింపబడిందెప్పుడు ?

(1) 1493 (2) 1430 (3) 1422 (4) 1324

**124.** ఖిల్జీ సైన్యం ఎప్పుడు ఓడిపోయింది ?

(1) 1303 (2) 1296 (3) 1307 (4) 1310

**125.** ఖిల్జీ కాకతీయుల మీద దండయాత్రకు రెండోసారి ఎవరిని పంపాడు ?

(1) మాలిక్ కాఫర్ (2) ఖుతుబుద్దీన్ ముబారక్

(3) మహమ్మద్ బిన్ తుగ్లక్ (4) ఉలగ్ ఖాన్

**126.** మహమ్మద్ బిన్ తుగ్లక్ ఢిల్లీ అధికారాన్ని ఎప్పుడు చేపట్టాడు ?

(1) 1325 (2) 1347 (3) 1422 (4) 1430

**127.** ఢిల్లీపాలకులు మారిన సంవత్సరం :

(1) 1320 (2) 1321 (3) 1307 (4) 1303

**128.** బహుమనీ రాజ్యం ఏర్పడిన సంవత్సరం :

(1) 1324 (2) 1325 (3) 1347 (4) 1422

**సూచన : ఈ క్రింది ఇవ్వబడిన వ్యాసభాగమును చదివి 129 నుండి 135 వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి :**

ఈ వేళ మనం చూస్తున్న 'ఆంధ్రకవుల చరిత్ర' – వెనుక ఎంతటి కృషి ఉన్నదో, ఎంతటి నిబద్ధత, త్యాగం దాగి ఉందో తెలియకపోతే ఆ మహామనీషికి మనం వారసులమని చెప్పుకునే అర్హతలేదు.

కందుకూరి వారు సాహిత్య చరిత్ర రాయాలనుకునే కాలానికి శాస్త్రబద్ధమైన సాహిత్య రచనా ఒరవడి లేదు. ఒక దేశచరిత్రను రాయటం కంటే ఆ దేశకవుల చరిత్రను రాయటం ఎంతో కష్టమైన విషయం. వీరేశలింగం గారికి ముందు 'Biographical Sketches of Deccan Poets' - అనే కావలి వేంకట రామస్వామి రచన కనిపిస్తుంది. మెకంజీకి సాయపడిన కావలి సోదరులలోనివాడే ఈ రామస్వామి. ఇది 1847లో మొదటిసారి, 1888లో రెండోసారి ముద్రితమైంది. ఇందులో 46 మంది కవులను గురించి ప్రస్తావన కనిపిస్తుంది. ఇందులో ప్రస్తావించిన కొందరు కవులు ఇప్పటికీ సాహిత్య చరిత్రలకు ఎక్కలేదు.

ఆ తరువాత బ్రౌన్ 1852లో తెలుగు – ఇంగ్లీష్ నిఘంటువుకు రాసిన ఉపోద్ఘాతంలో కొందరు కవుల్ని, వాళ్ల గ్రంథాల్ని తాను సేకరించి పరిష్కరించిన గ్రంథాలకు సంబంధించిన సూచికల్ని పేర్కొన్నాడు. వీరేశలింగం గారి కంటే ముందు పత్రికలలో ఆయాకవుల చరిత్రలు, వాళ్ల గ్రంథాలను గురించిన కొన్ని చర్చలు ఉన్నాయి. ఉదాహరణకు లోకరంజని (సం.కాకర్ల సుబ్బయ్య), సకల విద్యాభివర్ధిని (సం.గూడూరు వెంకట కృష్ణారావు), పురుషార్థప్రదాయిని, అముద్రిత గ్రంథ చింతామణి, రాజయోగి, ప్రబంధ కల్పవల్లి వంటివి.

ప్రస్తావికంగా తెలుగుకవుల జీవితాల్ని వీరేశలింగం గారి కంటే ముందే గ్రంథస్థం చేసిన వాళ్ళలో బహుజనపల్లి సీతారామాచార్యులు, ఎనమండ్రము వేంకటరామయ్య గారిని ప్రస్తావించాలి. శబ్దరత్నాకరంలోని బహుజనపల్లి వారి ప్రస్తావనలు రేఖామాత్రమైనవి. వీరేశలింగంగారు కూడా శబ్దరత్నాకరంలో బహుజనపల్లివారు పేర్కొన్న కొందరు కవుల పేర్లు, వాళ్ళ గ్రంథాల పేర్లు వినటమే గాని తమకు లభించలేదని, కొన్నిటిని సంపాదించి ప్రచురించగలిగామని పేర్కొన్నారు. (స్వీయచరిత్ర 2వ భాగం, పుట 233) ఎనమండ్రము వేంకట రామయ్యగారి గ్రంధమైన పురాణనామచంద్రిక మన పూర్వగాథాలహరి వంటి గ్రంథం.

వీరేశలింగం గారి కంటే ముందు వెలువడిన గురజాడ శ్రీరామమూర్తిగారి కవులచరిత్రే మొట్టమొదటి తెలుగుసాహిత్య చరిత్రగా పేర్కొనాలి. ఎందుకంటే శ్రీరామమూర్తిగారు గ్రంథాన్ని కవుల చరిత్రగా రాయలని ఉద్దేశించాడు కాబట్టి. అయితే ఇందులో కవుల కాలవిభాగం లేదు. కాలనిర్ణయాన్ని గురించి పెద్దగా పట్టించుకోలేదు. అయితే వీరేశలింగంగారి 'ఆంధ్రకవులచరిత్ర'

వెలువడిన తరువాత, తను చేసిన కాలనిర్ణయానికి, వీరేశలింగంగారు చేసిన కాలనిర్ణయానికి వైరుధ్యమేర్పడటంతో ఆయాకవుల కాలనిర్ణయాన్ని చర్చించి మళ్లీ రెండవ ముద్రణ వెలయించారు. ఇందులో జనబాహుళ్యంలో శ్రుతమయ్యే కట్టుకథలకే అగ్రతాంబూలం. శాస్త్రీయత అంతగా కనిపించదు. అసంగతమైన ఎన్నో విషయాలు ఇందులో ఉన్నాయి.

వీరేశలింగంగారు కవులచరిత్ర రాసే నాటికి శాసన పరిష్కరణలు సమర్థంగా జరగలేదు. కావ్యాలకు వచ్చిన సంశోధిత ముద్రణలు లేవు. తాళీదళప్రకర కాంతారంలో అసూర్యంపశ్యలుగానున్న ఎన్నో గ్రంథాల సమాచారం నామమాత్రంగా నైనా లేదు. ఒక నిర్దుష్టమైన ప్రణాళికతో రాసిన గ్రంథాలేవీ లేవు. వీరేశలింగంగారి సాహిత్య చరిత్రకు ఆనాడు ఆధారంగానున్న సామగ్రి :

1. తంజావూరు సరస్వతీమహల్ లోని తాళపత్రాలు
2. చెన్నపట్నంలోని ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం
3. రాబర్ట్‌సీవెల్ శాసన సంపుటాలు
4. మెకంజీ కైఫీయత్‌లు
5. సి.పి. బ్రౌన్ సేకరించిన గ్రంథాలు
6. 'కార్మికేల్' – ప్రోత్సాహంతో బుక్కపట్నం రాఘవాచార్యలు వ్రాసిన ఆంధ్రదేశచరిత్ర రాతప్రతి

ఈ సామగ్రిని జాగ్రత్తగా విశ్లేషించుకొని ఒంటిచేత్తో కవులచరిత్రను రాశారు. మొట్టమొదట కవుల చరిత్రను 1886వ సంవత్సరంలో వివేకవర్ధనిలో సీరియల్‌గా ప్రచురించారు. అదే సంవత్సరం ప్రథమ భాగాన్ని డెబ్భైపుటలతో పుస్తక రూపంతో ప్రచురించారు. ఆ మరుసటి సంవత్సరమే అంటే 1887వ సంవత్సరంలో డెబ్భైపేజీల ఈ గ్రంథాన్ని పన్నెండు పేజీల అనుబంధంతో ప్రచురించారు. ఈ ప్రథమ భాగాన్నే 1890వ సంవత్సరంలో మూడవ ముద్రణ వెలువడింది. రెండవ ముద్రణలోని అనుబంధం ప్రధానభాగంలో చేర్చి 96 పేజీల గ్రంథంగా దీన్ని వెలువరించారు. 1895లో వచ్చిన నాల్గవ ముద్రణ 150 పుటల గ్రంథం. 72 పుటలు గల ప్రథమ భాగపు ప్రథమ ముద్రణ 1895 నాటికి రెట్టింపు అయింది. తమ సంపుటాలలో భాగంగా తిరిగి ఈ గ్రంథాన్ని 1899 నాటికి పునర్ముద్రిస్తున్న సందర్భంలో 160 పేజీల పరిమాణమైంది. ఈ తొలి భాగమే 1917వ సంవత్సరం నాటికి 684 పేజీల పరిమాణాన్ని పొందింది. దీనిని బట్టి కందుకూరి వారి నిరంతర పరిశోధన ప్రవణత ఏపాటిదో అర్థమవుతుంది. పుస్తకరూపంలో 1894లో ప్రచురించిన కవులచరిత్ర రెండోభాగాన్ని 1892–1894 సంవత్సరాల మధ్యకాలంలో చింతామణి పత్రికలో కందుకూరి ప్రకటించారు. అలాగే తృతీయభాగాన్ని 1897లో ప్రకటించారు. ఈ మూడు సంపుటాల్ని కలిపి ఒకే సంపుటంగా, తమ గ్రంథ సంపుటాలలో భాగంగా 1899వ సంవత్సరంలో ముద్రించారు. 1894లో ముద్రించిన కవుల చరిత్ర రెండో భాగంలోనున్న యాభైమంది కవుల సంఖ్య ఒకే సంపుటిగా ప్రచురించే నాటికి యాభై ఏడుకు పెరిగింది. మూడో భాగంలోని కవుల సంఖ్య 139. ఒకే సంపుటిగా 1899 సంవత్సరంలో ముద్రించేనాటికి కవులచరిత్రలో కూర్చబడిన కవుల సంఖ్య 218. 1917వ సంవత్సరాన పున: సంశోధించి ప్రచురించిన ఈ గ్రంథంలోని కవుల చరిత్రలు 232. మొదటి భాగంలో చెప్పిన చాలా అభిప్రాయాలు ఈ సంశోధిత ముద్రణకాలానికి మారాయి. వారు జీవించినంతకాలం కవులచరిత్రను సంస్కరిస్తూనే వచ్చారు. దానికి కారణం మానవల్లి, కొమఋాజు, వేటూరి ప్రభాకరశాస్త్రి, వంగూరి సుబ్బారావు వంటి పరిశోధకులు కొత్త కొత్త పరిశోధనల ఫలాన్ని వెలువరించటమే. వీరేశలింగం కార్యదీక్షలోనూ, ఎప్పటికప్పుడు విజ్ఞానాత్మకంగా ఎదగటంలోనూ వెనుకబడలేదు. తన లోపాన్ని, రచనలో చేసిన దోషాన్ని సవరించుకోవటానికి ఎప్పుడూ వెనుకాడలేదు. అది సాహిత్య చరిత్రకూ వర్తిస్తుంది. ఉదాహరణకు పోతన ఒంటిమిట్ట వాసి అనటం తరువాత సవరించుకోవటం.

కవి కాలాదుల్ని నిర్ణయించటం, కావ్యతత్త్వ విమర్శ ఈ రెండు రెండు కళ్లుగా వీరేశలింగం గారి కవులచరిత్ర సాగుతుంది. ప్రతి కవికి సంబంధించిన కావ్యశైలిని పరిచయం చేస్తూ ఒకటి రెండు పద్యాలను ఉదాహరించటం కవులచరిత్రలో కనిపిస్తుంది. తనకు సమాచారం లేని కవులను గురించి పాఠకులకు, భావిపరిశోధకులకు వదలి వేశారే గాని 'అబద్ధం వా సుబద్ధం వా కుంతీపుత్రో వినాయక:' అని దబాయించలేదు. రెండో సంపుటంలో కొందరు కవుల కాలనిర్ణయాన్ని చేయలేదు. తనవి పొరపాట్లని రూఢమైనప్పుడు, ఆ సమాచారమందించిన వాళ్లకు కృతజ్ఞతలు చెప్పిమరీ సవరించుకున్నారు. రెండవ భాగంలో వీరేశలింగం పంతులుగారు చేసిన పొరపాట్లను మానవల్లి రామకృష్ణకవి ఎత్తిచూపగా వాటినన్నింటినీ తరువాత సవరించి మానవల్లి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

**129.** కవుల చరిత్ర రెండోభాగం ఏ పత్రికలో ప్రకటితమైంది ?

(1) పురుషార్థ ప్రదాయిని (2) ఆముద్రిత గ్రంథ చింతామణి

(3) వివేకవర్ధిని (4) చింతామణి

**130.** శబ్దరత్నాకరము రచించిన వారు :

(1) వీరేశలింగం (2) బహుజన పల్లి సీతారామాచార్యులు

(3) కాకర్ల సుబ్బారావు (4) గూడూరు వెంకట కృష్ణారావు

**131.** 'బయోగ్రాఫికల్ స్కెచెస్ ఆఫ్ డెక్కన్ పోయెట్స్' ఎవరిది ?

(1) వీరేశలింగం పంతులు (2) కల్నల్ మెకంజీ

(3) కావలి వేంకట రామస్వామి (4) గూడూరు వేంకట సుబ్బారావు

**132.** ఆంధ్రకవుల చరిత్ర రెండవ భాగంలో పొరపాట్లను ఎత్తి చూపినవారు :

(1) మానవల్లి రామకృష్ణ కవి (2) కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావు

(3) నందూరి సుబ్బారావు (4) వేటూరి ప్రభాకర శాస్త్రి

**133.** పురాణ నామచంద్రిక ఎవరిది ?

(1) కావలి వేంకట రామస్వామి (2) మెకంజీ

(3) ఎనమండ్రము వేంకటరామయ్య (4) కాకర్ల సుబ్బయ్య

**134.** 'ఆంధ్ర కవుల చరిత్ర' రాసినది __________.

(1) వీరేశలింగం (2) గురజాడ శ్రీరామ మూర్తి

(3) కావలి వేంకట స్వామి (4) కల్నల్ మెకంజీ

**135.** వీరేశలింగం కవుల చరిత్రను తొలుత ఏ పత్రికలో ప్రకటించారు ?

(1) వివేక వర్ధిని (2) ఆముద్రిత గ్రంథ చింతామణి

(3) పురుషార్థ ప్రదాయిని (4) ప్రబంధ కల్పవల్లి

**136.** భాషా సామర్థ్యం అభ్యాసకులకు ఈ శక్తినస్తుంది :

(1) వ్యాకరణం ప్రకారం సరైన వాక్యాలు, సరికాని వాక్యాలు వేరుచేసేందుకు

(2) వ్యాకరణ సంబంధంగా సరికానప్పటికీ ధారళంగా మాట్లాడటం

(3) భాషను ఎప్పుడు, ఎక్కడ సరిగ్గా వాడాలో తెలుసుకోవడం

(4) మరింత విరివగ ఇంగ్లీషు వాడటం

**137.** ప్రాథమిక స్థాయిలో ఒక ఉపాధ్యాయురాలు రంగులు వేయమని, బొమ్మలు గీయమని విద్యార్థులను ప్రోత్సాహిస్తుంది. అది ఇందుకు ఉపకరిస్తుంది :

(1) అభ్యాసకులు తరగతి గదిలో మౌనంగా ఉండటంలో నిమగ్నం చేస్తుంది.

(2) చక్కటి మోటరు నైపుణ్యాలను వృద్ధిపర్చుతుంది.

(3) అభ్యాసకుల్ని ఆనందపర్చుతుంది.

(4) ఉపాధ్యాయుడికి బోధన నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

**138.** ఇది ఉన్నప్పుడు పిల్లలు ఒక భాషను చాలా శక్తివంతంగా నేర్చుకుంటారు ?

(1) నిపుణుడయిన భాషా ఉపాధ్యాయుడు ఉన్నప్పుడు

(2) మంచి వాచక పుస్తకం ఉన్నప్పుడు

(3) ఆపుదల (inhibition)

(4) ప్రోత్సాహం

**139.** ఒక ఉపాధ్యాయురాలు తన తరగతి గదిలో గ్రూపు చర్చ మరియు సమవుజ్జీ సంవాదాన్ని ప్రోత్సహిస్తుంది. అక్షర దోషాలు, ఉచ్చారణ దోషాల గురించి ఆమె పట్టించుకోదు, వాటిని సరిదిద్దదు. ఆమె తన తరగతి గదిలో __________ పద్ధతి ఉపయోగిస్తోంది.

(1) సంప్రదాయ (2) మిశ్రమ (eclectic)

(3) నిర్మాణ వాద (structural) (4) నిర్మితి వాద (constructivist)

**140.** పాఠ్యాంశంలో ఉపయోగించబడిన భాష పిల్లలను చాలా కష్టంగా ఉందని ఒక ఉపాధ్యాయుడిగా మీరు గుర్తిస్తారు. పిల్లలకు అనుకూలంగా ఉండేందుకు మీరు భాషను సరళీకరించటంతో పాటు కొన్ని మార్పులు విషయానికి సంబంధించి చేస్తారు. మీరు చేసిన దానిని ఏమంటారు ?

(1) దత్తత తీసుకోవటం (2) రూపాంతరీకరించటం

(3) మూల్యాంకనం చేయటం (4) సమీక్షించటం

**141.** రాజు పాఠశాలకు వెళుతున్నానని ఇవ్వాళ చాలా సంతోషంగా ఉన్నాడు. తన కుటుంబంలో పాఠశాలకు వెళుతున్న మొదటి వాడు తనే. తన తల్లిదండ్రులతో సహా తన కుటుంబంలో ఎవ్వరూ పాఠశాలకు వెళ్ళలేదు. ఆ విధంగా రాజు – అభ్యాసకుడు :

(1) మొదటి తరం (2) రెండవ తరం (3) మార్జినలైజ్డ్ (4) మైనార్టీ

**142.** నువ్వు బోధించటానికి వెళ్ళినప్పుడు వాచక పుస్తకం రైమ్స్, బొమ్మలు, కథలతో మొదలయి అక్షరమాలతో ముగించటం గమనిస్తావు. ఈ తరహా విధానం ఏ భాషాబోధన శాస్త్రాన్ని సూచిస్తుంది ?

(1) క్రింది నుంచి పైకి పద్ధతి (2) పై నుంచి క్రిందకు పద్ధతి

(3) మిశ్రమ పద్ధతి (4) కళాత్మక పద్ధతి

**143.** ఎటువంటి క్రమబద్ధ ఆచరణ లేకుండా సహజంగా భాషను నేర్చుకోవటాన్ని ఏమంటారు ?

(1) అర్జిత పాండిత్యము (2) సమపార్జన (3) అంగీకారం (4) అభ్యసనం

144. __________ యొక్క ప్రధాన లక్షణాలలో ఒకటి అభ్యాసకులు సమస్యలకు జంటలుగాను లేక బృందాలుగాను సంయుక్తంగా పరిష్కరిస్తారు.

(1) భావ ప్రసార భాషా బోధన (2) ప్రవర్తనవాద పద్ధతి

(3) సంపూర్ణ భాషా పద్ధతి (4) నిర్మాణ వాద పద్ధతి

145. 'కాలుష్యం' అనే అంశం గురించి పాఠ్యప్రణాళిక సిద్ధం చేస్తున్నప్పుడు మీ మొదటి ప్రాధాన్యత ఏమిటి ?

(1) పరిచయ ప్రశ్నలు తయారుచేయటం (2) అంశాలను చాలాసార్లు చదవటం

(3) బోధన సహాయకాలు ఎన్నుకోవటం (4) లక్ష్యాలు రూపొందిచటం

146. ఒక ఉపాధ్యాయురాలు తన విద్యార్థులను నీటి గురించి ఒక పేరాగ్రాఫ్ రాయమని అడుగుతుంది. అప్పుడు విద్యార్థులు సైన్స్, సోషల్ సైన్స్ తరగతుల్లో తమకు చెప్పబడిన విషయాల గురించి చర్చించటం మొదలుపెడతారు. ఆ తరువాత నీటి గురించి రాయడం మొదలు పెడతారు. ఇది ఇందుకు ఉదాహరణ :

(1) ఉపయోగంలో భాష (2) సైన్స్ భాష

(3) పాఠ్యాంశాలు అంతటా భాష (4) భావ ప్రసార పద్ధతి

147. మీరు అందరూ హిందీ మాట్లాడే గ్రామంలో పుట్టిపెరిగారు. ఏ పాఠశాలకు వెళ్ళకుండా మీరు కూడ హిందీ మాట్లాడటం మొదలు పెట్టారు. ఆ తర్వాత పాఠశాలకు వెళ్ళి ఇంగ్లీషు, సంస్కృతం, హిందీ, ఉర్దు అభ్యసించటం మొదలుపెట్టారు. ఇప్పుడు మీరు ఇంగ్లీషు ధారాళంగా మాట్లాడుతారు. ఇప్పుడు మీ మొదటి భాష ఏది ?

(1) ఇంగ్లీషు (2) హిందీ (3) ఉర్దు (4) సంస్కృతం

148. ఒక ఉపాధ్యాయురాలు నిజ జీవితంలో వాడే గొడుగు, వర్షపుకోటు, స్క్రూడ్రైవర్ లాంటివి తరగతి గదికి తీసుకువస్తుంది. ఆ వస్తువుల్ని రెండు మూడు వాక్యాలలో వర్ణించమని విద్యార్థుల్ని అడుగుతుంది. ఆ ఉపాధ్యాయురాలు తరగతి గదిలోకి తెచ్చే సామాగ్రిని సాంకేతికంగా ఏమంటారు ?

(1) భాషా ఉత్పదకం (2) బోధన సూచికలు (3) పరికరాలు (4) రియాలియా

149. మీరు తరగతి గదిలో కాల బోధకాన్ని (టెన్స్) చెప్పేందుకు ఒకే వ్యక్తికి సంబంధించిన రెండు ఫోటోలు వాడుతారు. ఒకటి 15 సంవత్సరాల క్రితం తీయించుకున్నది. రెండవది అప్పుడే తీయించుకున్నది. తరగతి గదిలో అతని గతానికి వర్తమానానికి సంబంధించిన, రూపం, అలవాట్లు మొదలైన వాటి గురించి చర్చ ప్రారంభించండి. ఈ సందర్భంలో మీరు ఉపయోగిస్తున్నది __________.

(1) ఆదేశ వ్యాకరణ (2) నిర్మాణ వాద వ్యాకరణం

(3) బోధనశాస్త్ర వ్యాకరణం (4) సూత్ర ఆధారిత వ్యాకరణం

150. తమ తరగతి ముగిసేలోపు విద్యార్థులు సమపార్జించుకోవల్సిన జ్ఞానం, నైపుణ్యాలు, వైఖరులు మొదలైన వాటిని గురించి వర్ణించే ప్రకటనలు దేని క్రిందకు వస్తాయి :

(1) బోధన ఫలితాలు (2) అభ్యసన ఫలితాలు

(3) సంఖ్యా సంబంధ ఫలితాలు (4) మౌలిక అక్షరాస్యత ఫలితాలు

- o O o -

SPACE FOR ROUGH WORK

**క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :**

1. వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయలనేది మీకు ఇవ్వబడిన బుక్‌లెట్ లో వివరించటం జరిగింది. సమాధానాలు రాయటానికి ముందు జాగ్రత్తగా చదివి రాయండి.

2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ-2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే **నలుపు/నీలి బాల్ పెన్నుతో** నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.

3. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.

4. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.

5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.

6. OMR సమాధాన పత్రంలోని కోడెడ్ సమాచారాన్ని ఒక యంత్రం పరిశీలిస్తుంది. అందువల్ల ఏ సమాచారాన్ని అసమగ్రంగా వదిలి వేయవద్దు. అలాగే ఆ సమాచారం అడ్మిట్ కార్డులో ఇవ్వబడిన సమాచారానికి భిన్నంగా వుండకూడదు.

7. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.

8. పరీక్ష హాలు/గదిలలోకి నిషేధించబడిన మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సమాచార పరికరాలు (అవి స్విచ్-ఆఫ్ చేసినా కూడా) తీసుకొని రాకూడదు. దీనిని అతిక్రమించటం అనేది పరీక్షలో అక్రమానికి పాల్పడటంగా పరిగణించబడుతుంది. అందుకు తగిన చర్య తీసుకొనబడుతుంది. ఆ చర్య పరీక్ష రద్దు చేయటం కూడా కావచ్చు.

9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.

10. కేంద్ర పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.

11. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది. హాజరు పత్రంలో కేటాయించిన స్థలంలోనే పరీక్షార్థులు తమ ఎడమచేతి బొటన వేలు ముద్రను వేయాలి.

12. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.

13. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.

14. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితుల లోనూ వేరు చేయకూడదు.

15. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

## निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **नीले/काले बॉल पॉइन्ट पेन** से भरें। एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ। परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें।
4. परीक्षा पुस्तिका एवं उत्तर पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर पत्र के कोड या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी।
5. परीक्षा पुस्तिका/उत्तर पत्र में दिए गए परीक्षा पुस्तिका कोड व संख्या को परीक्षार्थी सही तरीके से उपस्थिति-पत्र में लिखें।
6. OMR उत्तर पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी। इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश-पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-पत्र के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज़ की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्विच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए। इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और परीक्षार्थी विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें।
11. कार्यरत निरीक्षक को अपना उत्तर पत्र दिए बिना एवं उपस्थिति-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे। यदि किसी परीक्षार्थी ने दूसरी बार उपस्थिति-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने उत्तर पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा। **परीक्षार्थी अपने बाएँ हाथ के अंगूठे का निशान उपस्थिति-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ।**
12. इलेक्ट्रॉनिक/हस्तचालित परिकलक का उपयोग वर्जित है।
13. परीक्षा हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी परीक्षण संस्था के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं। अनुचित साधनों के सभी मामलों का फैसला परीक्षण संस्था के नियमों एवं विनियमों के अनुसार होगा।
14. किसी भी परिस्थिति में परीक्षा पुस्तिका और उत्तर पत्र का कोई भाग अलग न करें।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी हॉल/कक्ष छोड़ने से पूर्व उत्तर पत्र निरीक्षक को अवश्य सौंप दें।** ***परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं।***

## READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY :

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Blue / Black Ball Point Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
4. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet/Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the examination hall/room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the examination halls/rooms. Failing to comply with this instruction, it will be considered as using unfair means in the examination and action will be taken against the candidate including cancellation of examination.
9. Each candidate must show on demand his/her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his/her seat.
11. The candidates should not leave the Examination Hall/Room without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic/Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Examining Body with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Examining Body.
14. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Hall / Room.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***